www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక
సోమవారం 19 మే 2025
సంపుటి :06 సంచిక : 348 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

## గుల్జార్ హౌస్ మృతుల కుటుంబాలకు నష్ట పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

హైదరాబాద్ ఓల్డ్ సిటీ గుల్జార్‌హౌజ్‌లో ఘోర అగ్ని ప్రమాదం
ప్రమాదంలో 17 మంది మృతి పట్ల సీఎం తీవ్ర విచారం
విచారణకు ఆదేశం, కారణాలపై ఆరా
మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటన



2 లో..

## ఇదిగో అభివృద్ధి....

- తెలంగాణకు ఖర్చు చేసిన నిధులపై శ్వేత పత్రం విడుదలకు సిద్ధం
- రోడ్ల కోసమే రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేసినం
- రైల్వేల అభివృద్ధికి రూ.33 వేల కోట్లు కేటాయించినం
- ఇకనైనా విమర్శలు మాని అభివృద్ధికి సహకరించండి
- గుల్జార్ హౌజ్ ఘటన మనసును కలిచివేసింది
- బతికుంటే పరిహారం చనిపోతే సంతాపంతోనే సరిపెట్టడం సరికాదు
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు...



కరీంనగర్ వెలుతురు మే 18: తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందంటూ పదేపదే పనికిమాలిన ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు రోడ్లు, రైల్వేల అభివృద్దే నిదర్శనమన్నారు. జాతీయ రహదారుల కోసమే రూ.లక్షన్నర కోట్లు, రైల్వేల అభివృద్ధికి రూ.33 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులు, చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇకనైనా విమర్శలు మానుకుని అభివృద్ధికి సహకరించాలని కోరారు.

2 లో..

## హైదరాబాదులో భారీ అగ్నిప్రమాదం

- హైదరాబాద్‌లో ఆదివారం రెండు వేర్వేరు ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు
- పాతబస్తీ మీర్‌చౌక్‌లో జరిగిన ఘటనలో 17 మంది దుర్మరణం
- మైలార్‌దేవ్‌పల్లిలో మూడంతస్తుల భవనంలో చెలరేగిన మంటలు
- అక్కడ చిక్కుకున్న 53 మందిని కాపాడిన అగ్నిమాపక సిబ్బంది
- క్షేమంగా బయటపడ్డవారిలో 20 మంది చిన్నారులు

హైదరాబాద్ వెలుతురు మే 18: హైదరాబాద్ నగరంలో ఆదివారం రెండు వేర్వేరు ప్రాంతాల్లో భారీ అగ్నిప్రమాదాలు తీవ్ర కలకలం రేపాయి. చార్మినార్ వద్ద గుల్జార్ హౌస్ లో జరిగిన ఘోర దుర్ఘటనలో 17 మంది సజీవ దహనం కాగా, మైలార్‌దేవ్‌పల్లిలో జరిగిన మరో ప్రమాదంలో




53 మందిని అగ్నిమాపక సిబ్బంది సురక్షితంగా కాపాడారు. ఈ రెండు ఘటనలతో నగరవాసులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మైలార్‌దేవ్‌పల్లిలో తప్పిన పెను

2 లో..

## చార్మినార్ గుల్జార్ హౌస్ లో మృత్యువాత చెందిన వారిపట్ల బిజెఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దిగ్భ్రాంతి



హైదరాబాద్ వెలుతురు మే 18: హైదరాబాద్ పాతబస్తీలోని చార్మినార్ సమీపంలో ఉన్న గుల్జార్ హౌస్ లో భారీ అగ్రిప్రమాదం జరిగి 17 మంది మృత్యువాత చెందడం పట్ల బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఓ ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఇది హృదయాలను కలచివేసే దుర్ఘటన. మరణించిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేయాలి. క్షతగాత్రులకు

2 లో..

## గుల్జార్ హౌస్ అగ్నిప్రమాదంపై గవర్నర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు



2 లో..

## మున్నేరు - పాలేరుకు లింక్ కెనాల్‌కు రూ.162.54కోట్లు విడుదల

- వృధాగా సముద్రంలోకి పోతున్న వరద నీటిని రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ కెనాల్ ద్వారా మళ్లింపు
- ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు
- రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి






హైదరాబాద్ వెలుతురు మే 18: వృధాగా సముద్రంలోకి వెళు న్న మున్నేరు వాగు వరద నీటిని గ్రావిటీ కెనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ కు మళ్లించడానికి మున్నేరు -పాలేరు లింక్ కెనాల్ కు రాష్ట్ర ప్రభుత్వం రూ.162.54 కోట్లు విడుదల చేసిందని రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి జీవో నెంబర్ 98 ని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సముద్రంలోకి పోయే వరద నీటిని రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ ద్వారా మళ్లించాలన్న ఆలోచన ఈ రాష్ట్రాన్ని పదేళ్లు ఏలిన ప్రభుత్వానికి రాలేదని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలోని ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం వల్ల వృధాగా పోతున్న వరద నీటిలో సుమారు 10 టిఎంసిల వరద నీటిని పాలేరు రిజర్వాయర్ కు మళ్లించవచ్చని తెలిపారు. దీనివల్ల ఈ రిజర్వాయర్ పరిధిలో 2.54 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని ఇందులో ఒక్క పాలేరు నియోజకవర్గంలోనే 1.30 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని తెలిపారు. పాలేరు లింక్ కెనాల్ కు నిధులు విడుదల చేసిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అలాగే ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు తాగునీరు, డోర్నకల్

2 లో..

## గుల్జారీ హౌజ్ అగ్ని ప్రమాదాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్..

హైదరాబాద్ వెలుతురు మే 18: అగ్ని ప్రమాద ఘటన పై అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్..దబాధిత కుటుంబాలతో మాట్లాడి వారికి అండగా ఉంటానని తెలిపారు గాయపడిన వారికి నాణ్యమైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఘటనపై బాధిత కుటుంబాలతో ఫోన్ లో మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మంత్రి పొన్నం ప్రభాకర్ ఉదయం పూట 6:16 గంటలకు ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం జరిగింది సమాచారం రాగానే



వెనువెంటనే నిమిషాల్లో ఫైర్ సిబ్బంది వచ్చి అగ్ని ప్రమాద నివారణ చర్యలు చేపట్టి మంటలు ఆర్పేశారు అందులో నివసిస్తున్న 17 మంది కి తీవ్ర

2 లో..



## భారత సైన్యానికి కీలక అధికారాలు అప్పగించిన కేంద్ర ప్రభుత్వం

- త్రివిధ దళాలకు అత్యవసర ఆయుధ కొనుగోలు అధికారాల మంజూరు
- సుమారు రూ.40,000 కోట్ల బడ్జెట్‌కు రక్షణ కొనుగోళ్ల మండలి ఆమోదం
- ఆయుధ నిల్వల భర్తీ, ఆధునిక ఆయుధాల సమీకరణే ప్రధాన లక్ష్యం
- పాక్‌తో ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ లో వ్యూహాత్మక విరామం నేపథ్యంలో ఈ నిర్ణయం
- 40 రోజుల్లో ఒప్పందాలు ఖరారు, ఏడాదిలోగా ఆయుధాల డెలివరీ పూర్తి

ఢిల్లీ వెలుతురు మే 18: పాకిస్థాన్ తో ఇటీవలి ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతుండడం వంటి అంశాల నేపథ్యంలో... కేంద్ర ప్రభుత్వం సాయుధ బలగాలకు కీలక అధికారాలను అప్పగించింది. అవసరమైన ఆయుధాలు కొనుగోలు చేసేందుకు ఆర్మీకి ప్రత్యేక అధికారాలు ఇచ్చింది. సుమారు రూ.40,000 కోట్ల పరిమితితో అత్యవసర

3 లో..

## గుల్జార్‌హౌస్ ప్రమాద ఘటనపై స్పందించిన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు

- ప్రమాద ఘటన తీవ్రంగా కలిచివేసిందన్న ప్రధాని మోదీ
- మృతుల కుటుంబాలకు రూ. 2లక్షల చొప్పున పరిహారం ప్రకటన
- అలాగే గాయపడిన వారికి రూ. 50వేల పరిహారం ఇస్తామని వెల్లడి
- ఈ దుర్ఘటనపై సీఎం చంద్రబాబు సంతాపం




ఢిల్లీ, వెలుతురు మే 18: ఆదివారం ఉదయం చార్మినార్ పరిధిలోని గుల్జార్‌హౌస్‌లో సంభవించిన అగ్నిప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో పలువురి కలిచివేసిందని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ప్రధాని... క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు రూ. 2లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి రూ. 50వేల పరిహారం ఇస్తామని తెలిపారు. కాగా, గుల్జార్‌హౌస్‌లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో ఇప్పటివరకు 17 మంది

2 లో..

## తెలంగాణను ఈ విధంగా నెంబర్ వన్ చేయాలని చూస్తున్నారా?

- బీర్లు, బార్లను నమ్ముకొని కాంగ్రెస్ పాలన
- ఎక్సైజ్ ఆదాయంలో 'తెలంగాణ రైజింగ్' ఇదేనా అని నిలదీత
- మద్యం ధరలు పెంచి ఖజానా నింపుకోవడమేనా మార్పు? అంటూ ఫైర్
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు

హైదరాబాద్ వెలుతురు మే 18: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మద్యం ధరలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ధ్వజమెత్తారు. బీర్లను, బార్లను నమ్ముకుని, మద్యం అమ్మకాల ద్వారా ఖజానా నింపుకోవడమే 'మార్పు'

2 లో..



## ఎన్ని జన్మలెత్తినా తెలుగుజాతిలోనే పుట్టాలని కోరుకుంటా



- కంఠంనేని రవిశంకర్‌కు చెందిన తెలుగువన్ డిజిటల్ మీడియా వజ్రోత్సవం
- హాజరైన సీఎం చంద్రబాబు
- కంఠంనేని రవిశంకర్ పట్టుదల, కృషి అందరికీ ఆదర్శమని వెల్లడి
- 400 ఛానళ్లతో తిరుగులేని శక్తిగా తెలుగు వన్ ఎదిగిందని కితాబు

3 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## హైదరాబాదులో భారీ అగ్నిప్రమాదం

ముప్పు... 53 మంది సేఫ్
నగర శివార్లలోని మైలార్‌దేవ్‌పల్లిలో అగ్నిప్రమాదం జరిగింది. ఇక్కడ ఒక మూడంతస్తుల భవనంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఆ సమయంలో భవనంలో సుమారు 53 మంది నివసిస్తున్నారు. భవనం నుంచి కిందకు దిగే ప్రధాన మెట్ల మార్గం వద్దే మంటలు భారీగా ఎగిసిపడటంతో వారంతా పై అంతస్తుల్లో చిక్కుకుపోయారు. ప్రాణభయంతో టెర్రస్‌పైకి చేరుకుని ఆర్తనాదాలు చేశారు.

విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది మూడు ఫైర్ ఇంజన్లతో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే సహాయక చర్యలు ప్రారంభించి, లాడర్ల సహాయంతో టెర్రస్‌పై ఉన్నవారిని సురక్షితంగా కిందకు దించారు. రెండో అంతస్తులో చిక్కుకున్న మరికొందరిని మెట్ల మార్గం ద్వారా కిందకు తీసుకొచ్చారు. అగ్నిమాపక సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి, భవనంలో చిక్కుకున్న మొత్తం 53 మందిని ప్రాణాలతో కాపాడారు. వీరిలో 20 మంది చిన్నపిల్లలు కూడా ఉండటం గమనార్హం. సకాలంలో స్పందించి మంటలను అదుపులోకి తేవడంతో పెను ప్రమాదం తప్పిందని, అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## గుల్జార్ హౌస్ మృతుల కుటుంబాలకు నష్ట పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

హైదరాబాద్ పాతబస్తీలోని గుల్జార్‌హౌజ్ ప్రాంతంలో సంభవించిన ఘోర అగ్నిప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.5 లక్షల చొప్పున తక్షణ ఆర్థిక సహాయం (ఎక్స్‌గ్రేషియా) ప్రకటించారు. ఈ దురదృష్టకర సంఘటనలో 17 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాద వార్త తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుటాహుటిన స్పందించారు. అగ్నిమాపక, పోలీసు ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సహాయక చర్యల పురోగతిని ఎప్పటికప్పుడు ఆరా తీశారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలను వేగవంతం చేయాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ప్రమాదానికి గల కారణాలను లోతుగా దర్యాప్తు చేయాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన నివారణ చర్యలు చేపట్టాలని, ప్రజల్లో భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. క్షతగాత్రులకు అందుతున్న వైద్య సహాయంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. అందుబాటులో ఉన్న మంత్రులు, ఉన్నతాధికారులు తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించాలని, బాధితులకు అన్ని విధాలా అండగా నిలవాలని సూచించారు. కొందరు బాధితుల కుటుంబ సభ్యులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడిన ముఖ్యమంత్రి, వారికి ధైర్యం చెప్పి, ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ ప్రమాదంలో అగ్నిమాపక సిబ్బంది చూపిన ధైర్యసాహసాలను ముఖ్యమంత్రి ప్రశంసించారు. ప్రాణాలకు తెగించి మంటల్లో చిక్కుకున్న సుమారు 40 మందిని వారు సురక్షితంగా కాపాడగలిగారని తెలిపారు. వారి సకాల స్పందన వల్ల మరిన్ని ప్రాణ నష్టం జరగకుండా నివారించగలిగామని అన్నారు. ప్రభుత్వం బాధితులందరికీ అండగా ఉంటుందని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

## ఇదిగో అభివృద్ధి....

ఆదివారం రోజున కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను పరిశీలించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. పాతబస్తీ గుల్జార్ హౌజ్ ప్రమాద ఘటనపట్ల తీవ్ర దిగ్రాంతి వ్యక్తం చేశారు. "హైదరాబాద్ గుల్జార్ హౌజ్ ప్రమాద ఘటనలో 17 మంది మరణించడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. బీజేపీ పక్షాన సంతాపం వ్యక్తం చేస్తున్నా. చిన్నారులు కూడా మరణించారు. ఆ ఘటన తలుచుకుంటేనే మనసు కలిచివేస్తోంది. ప్రధానమంత్రి మోదీ వెంటనే స్పందించి సాయం ప్రకటించారు. ఆ కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి. మళ్లీ ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి. బతికుంటే పరిహారం...చనిపోతే సంతాపంతోనే సరిపెట్టడం సరికాదు"అని పేర్కొన్నారు.

కేంద్రం ఏం చేసిందంటూ పదేపదే పసలేని ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు రైల్వే స్టేషన్ల, జాతీయ రహదారుల అభివృద్ధి పనులే నిదర్శనమన్నారు. "జాతీయ రహదారుల కోసమే ఇప్పటి వరకు రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేసినం. తెలంగాణకు ఎన్ని నిధులు కేటాయించాం? ఏ విధమైన అభివృద్ధి చేశామనే అంశంపై శ్వేత పత్రం విడుదల చేసేందుకు సిద్ధం. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది. నిజానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పూర్తిస్థాయిలో సహకరించడం లేదు. విమర్శలకే పరిమితమవుతూ అభివృద్ధికి అడ్డంకిగా మారుతున్నారు. ఇకనైనా రాష్ట్రాభివృద్ధి విషయంలో కలిసి రావాలని కోరుతున్నా" సూచించారు.

"తెలంగాణలో రైల్వే అభివృద్ధికి 32 వేల 940 కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేసినం. ఈ ఒక్క ఏడాదే 5 వేల 336 వేల కోట్లు కేటాయించినం. నాచారం రైల్వే టెర్మినల్ ను అద్భుతంగా నిర్మించుకున్నం. 750 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు కొనసాగుతున్నాయ్. 350 కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్ ను ఆధునీకరిస్తున్నం. ఈ అభివృద్ధి పనులన్నీ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు కన్పించకపోవడం సిగ్గు చేటు"అని వ్యాఖ్యానించారు.

## గుల్జార్ హౌస్ అగ్నిప్రమాదంపై గవర్నర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు

**హైదరాబాద్ వెలుతురు మే 18:**
హైదరాబాద్‌లోని చార్మినార్ సమీపంలోని గుల్జార్ హౌస్‌లో ఆదివారం రోజున ఉదయం జరిగిన అగ్నిప్రమాదం పట్ల గౌరవనీయులైన తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఈ దురదృష్టకర సంఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు గవర్నర్ తన హృదయపూర్వక సంతాపాన్ని వ్యక్తం చేశారు మరియు గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ ప్రమాదం తీవ్ర బాధాకరమని అభివర్ణించిన గౌరవనీయ గవర్నర్, "ఈ విషాదకరమైన అగ్నిప్రమాదంలో కోల్పోయిన విలువైన ప్రాణాల గురించి మరియు గాయాల గురించి తెలుసుకోవడం హృదయ విదారకంగా ఉంది. ఈ అపారమైన దుఃఖ సమయంలో నా ఆలోచనలు మృతుల కుటుంబాలతో ఉన్నాయి" అని అన్నారు.గాయపడిన వారికి సాధ్యమైనంత వైద్య సహాయం అందించాలని గవర్నర్ అధికారులను ఆదేశించారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని శ్రీ జిష్ణు దేవ్ వర్మ ప్రార్థించారు.

## చార్మినార్ గుల్జార్ హౌస్ లో మృత్యువాత చెందిన వారిపట్ల బిజెఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దిగ్భ్రాంతి

మెరుగైన వైద్యసేవలను అందించాలి. అగ్రిపమాదంలో మరణించిన కుటుంబాలకు, గాయపడిన వారికి రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి. గుల్జార్ హౌస్ లో ఇంత భారీ అగ్రిప్రమాదం జరగడం దురదృష్టకరం. ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది వేగంగా స్పందించి ఉంటే ప్రాణనష్టం జరగకుండా ఉండేది. అగ్నిమాపక శాఖ వద్ద సరైన అధునాతన పరికరాలు లేకపోవడంతోనే ప్రాణనష్టాన్ని అరికట్టలేకపోయారని, ప్రభుత్వం ఫైర్ టెక్నాలజీని మెరుగుపరుచుకోవాలనే నిపుణుల సూచనలు ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలి. అగ్నిప్రమాదం జరగడానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలిని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

## మున్నేరు - పాలేరుకు లింక్ కెనాల్‌కు రూ.162.54కోట్లు విడుదల

నియోజకవర్గం పరిధిలో పది చెరువులకు సాగునీరు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతీ ఏటా వర్షాకాలంలో వస్తున్న వరద నీరు వృధా కాకుండా ఒడిసి పట్టాలనే సంకల్పంతో మున్నేరు నుంచి పాలేరుకు లింక్ కెనాల్ ను మంజూరు చేయించుకోవడం జరిగిందని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడించారు.

# ఉప్పల్ ఆర్వోబీని ఇంకెన్నాళ్లు సాగదీస్తారు?

- అధికారులు, కాంట్రాక్టర్లు మారుతున్నారే తప్ప ఆర్వోబీ పూర్తికావడం లేదు
- 10 ఏళ్లుగా సాగదీస్తుంటే ప్రజలకు ఏం సమాధానం చెబుతాం?
- వెంటనే పూర్తి చేయకపోతే నేనే జేసీబీతో కూల్చివేయిస్తా
- ఆలస్యమైనందుకు ప్రజలకు క్షమాపణ చెబుతా
- కాంట్రాక్టర్, రైల్వే అధికారులపై కేంద్ర మంత్రి తీవ్ర ఆగ్రహం
- జూన్ లోపు వన్ లైన్ ను పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ హామీ
- తీగలగుట్ట ఆర్వోబీ పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం

**కరీంనగర్ వెలుతురు మే 18:**
జమ్మికుంట ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణ పనుల జాప్యంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోమారు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం రోజున కరీంనగర్ రైల్వే స్టేషన్ పనుల పరిశీలన సందర్భంగా సంబంధిత రైల్వే అధికారులను పిలిపించుకున్నారు. సదరు కాంట్రాక్టర్ తో ఫోన్ మాట్లాడి పనుల జాప్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఏం తమాషా చేస్తున్నారా? 2015లో ఉప్పల్ ఆర్వోబీ మంజూరైతే ఇప్పటి వరకు పూర్తి చేయకుండా నానుస్తారా? ఏమనుకుంటున్నారు? ఇప్పటి 3 ఎంపీ ఎన్నికలైపోయినయ్. ముగ్గురు ఎంపీలు మారారు. 100 మంది అధికారులు మారిపోయారు. కాంట్రాక్టర్లు కూడా మారుతున్నారు. కానీ ఆర్వోబీ మాత్రం పూర్తి చేయడం లేదు?"అని అసహనం వ్యక్తం చేశారు. "ఇప్పటి వరకు నాకు 3 సార్లు హామీ ఇచ్చి మాట తప్పారు. ప్రజలకు ఏం సమాధానం చెప్పాలి. ప్రజలు పడుతున్న ఇబ్బందులు మీకు పట్టవా? అసలేమనుకుంటున్నారు? ఏదైనా సమస్య ఉంటే ఎందుకు నా దృష్టికి తీసుకురావడం లేదు? మీ వల్ల ఆర్వోబీ ఎందుకు మంజూరు చేశామా? అనే భావన కలుగుతోంది? ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పండి" అని ప్రశ్నించారు. అందుకు కాంట్రాక్టర్, అధికారులు బదులిస్తూ... "జూన్ నాటికి వన్ లైన్ పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం"అని బదులిచ్చారు. వెంటనే కేంద్ర మంత్రి స్పందిస్తూ "ఇప్పటి వరకు 3 సార్లు నాకే మాట ఇచ్చి తప్పారు. ఇది మీకు చివరి వార్నింగ్. జూన్ నాటికి వన్ లైన్ పనులు పూర్తి చేయకపోతే నేనే అక్కడికి వస్తా. జేసీబీ తీసుకొచ్చి మొత్తం ఆర్వోబీని కూల్చివేయిస్తా. ఆలస్యం జరిగినందుకు అక్కడికి ప్రజలకు క్షమాపణ కోరతా. మీలో ఒక్కరికి కూడా వదిలిపెట్టను. మాట తప్పు కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెడతా. బిల్లులు మంజూరు చేయకుండా చేస్తా. నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకుంటా"అని అల్టిమేటం జారీ చేశారు. తీగలగుట్టపల్లి ఆర్వోబీ పనులు నత్తనడకన



కొనసాగుతుండటంపైనా కేంద్ర మంత్రి అసహనం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులను పిలిచి కారణాలను అడిగి తెలుసుకున్నారు.

భూసేకరణ, విద్యుత్ స్థంభాల తరలింపు వల్లే జాప్యం జరుగుతోందన్న అధికారుల తీరుపైనా మంత్రి మండిపడ్డారు. "నేను వచ్చి అడిగినప్పుడల్లా ఇదే సమస్య చెబుతున్నారు. సమస్య వస్తే మా దృష్టికి ఎందుకు తీసుకురావడం లేదు? మేం వెంటనే పరిష్కరిస్తాం కదా? ఆరోజే చెప్పాను కదా? రాష్ట్ర ప్రభుత్వ అధికారులను పిలిచి మీ ముందే మాట్లాడినంచి కదా? ఇంకా పరిష్కారం కాకపోతే మళ్లీ నాకు ఎందుకు చెప్పలేదు?"అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్వోబీ నిర్మాణానికి మంజూరైన నిధులతోపాటు అదనంగా మరో రూ.2 కోట్లు వెచ్చించి రోడ్లు, ఇతరత్రా సౌకర్యాలు కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఇకపై శరవేగంగా పనులు పూర్తి చేయాలని, నిర్ణీత గడువులోగా ఆర్వోబీ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మీడియా సమావేశం సందర్భంగా కేంద్ర మంత్రి ఈ అంశంపై మాట్లాడారు. "ఉప్పల్ ఆర్వోబీ పనుల జాప్యంపై కాంట్రాక్టర్, అధికారులను మందలించాం. జూన్ నాటికి ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా వన్ లైన్ పనులను పూర్తి చేయాలని ఆదేశించాం."అని పేర్కొన్నారు. కరీంనగర్ నుండి తిరుపతి రైలు డైలీ సర్వీస్ సాధ్యాసాధ్యాలను రైల్వే శాఖ పరిశీలిస్తోందన్నారు. వాస్తవాలు తెలియకుండా ఇష్టమొచ్చినట్లుగా కొందరు విమర్శలు చేస్తున్నారని అన్నారు. కరీంనగర్ నుండి జగిత్యాల జాతీయ రహదారి విస్తరణ పనులు మరో 3 నెలల్లో టెండర్లు ప్రారంభం కాబోతున్నయని తెలిపారు. ఈ అంశంపై కేంద్ర మంత్రి గడ్కరీతోనూ ఇటీవల మాట్లాడాను.

# నిజాం కాలం నాటి నక్షాలకు మోక్షం

- వచ్చే వారం నుండి ప్రయోగాత్మకంగా ఐదు గ్రామాలలో రీ సర్వే
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు మే 18:**
తెలంగాణ రాష్ట్రం లో నిజాం కాలం నుంచి ఉన్న నక్షాలకు మోక్షం కల్పించబోతున్నామని రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో తర తరాలుగా నిజాం కాలం నుండి సర్వే చేయని లేదా సర్వే రికార్డులు లేని 413 గ్రామాలు ఉన్నాయని గత పది సంవత్సరాలలో ఈ సమస్యకు ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం పరిష్కారం చూపలేదని విమర్శించారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలని నిర్ణయించిందని తెలిపారు. ఇందుకు గాను 413 గ్రామాల్లోని ఐదు గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టు నిర్వహించి దానిలో వచ్చే ఫీడ్ బ్యాక్ ను బట్టి మిగిలిన గ్రామాల్లో కూడా చేపడతామని తెలిపారు.

పైలెట్ గ్రామాలు
మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్ , జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి ( కొత్తది)



గ్రామం, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ , ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాలను ఎంపిక చేసినట్లు మంత్రి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలలో ఆధునిక సాంకేతికను వినియోగిస్తూ రెండు పద్దతులలో విస్తృత సర్వే జరుగుతుందని, ఏరియల్/ డ్రోన్ సర్వే పద్దతి, ప్యూర్ గ్రౌండ్ ట్రూతింగ్ పద్దతుల్లో సర్వే చేసి జియో రిఫరెన్స్, క్యాడస్ట్రల్ మ్యాపులు, హక్కుల నమోదు పత్రాలను తయారుచేస్తారని తెలిపారు. ఈ నూతన విధానాల వలన భూమి సమాచారం, పారదర్శకత, వివాద పరిష్కారం, భూ యాజమాన్యంలో స్పష్టత వస్తుంది, ఫలితంగా రైతులు, గ్రామీణ భూ యజమానులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు ఈ రీ సర్వే కోసం వివిధ రాష్ట్రాలలో రీ సర్వే లో అనుభవం కలిగిన ఆర్వీ అసోసియేట్స్, మార్వెల్ జియో స్పేషియల్, ఐఐసి టెక్నాలజీస్, నియో జియో, డ్రోగో డ్రోన్ సంస్థలను ఎంపిక చేశామని మంత్రి తెలిపారు. పైలట్ గ్రామాల్లో ఈ సంస్థలు రీ సర్వే చేస్తాయని, సర్వే ఫలితాల ఆధారంగా మిగిలిన గ్రామాలకు విస్తరిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఆధునిక యంత్రాలు, టెక్నాలజీని వాడుకుని శాశ్వతంగా భూ సమస్యలను పరిష్కరించే దిశగా మా ప్రభుత్వం అడుగులు వేస్తుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

## తెలంగాణను ఈ విధంగా నెంబర్ వన్ చేయాలని చూస్తున్నారా?

అని ప్రస్తుత ప్రభుత్వం చెబుతోందని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గాలికొదిలి, కేవలం ఎక్సైజ్ ఆదాయం పెంచుకోవడంపైనే దృష్టి సారించిందని, "ఎక్సైజ్ ఆదాయంలో 'తెలంగాణ రైజింగ్' అంటే ఇదేనా?" అంటూ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను అటకెక్కించి, ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపించారు. "గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై మద్యం విషయంలో నానా రాద్ధాంతం చేసిన కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు అధికారంలోకి రాగానే బీర్ల ధరలు 15% పెంచారు. త్వరలో మద్యం ధరలు కూడా పెంచి, పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరవడానికి సిద్ధమయ్యారు. ఇదేనా మీరు తెస్తామన్న మార్పు?" అని హరీశ్ రావు నిలదీశారు.

ఎన్నికల మేనిఫెస్టో 'అభయహస్తం'లో ఎక్సైజ్ విధానాన్ని పునఃసమీక్షించి, సవరణలు చేస్తామని, బెల్ట్ షాపులను పూర్తిగా రద్దు చేస్తామని ఇచ్చిన హామీలను ఆయన గుర్తుచేశారు. "ఎక్సైజ్ విధానాన్ని సమీక్షించడం అంటే ధరలు ఇష్టానుసారం పెంచడమేనా ముఖ్యమంత్రి గారూ? బెల్ట్ షాపులు రద్దు చేయకపోగా, కొత్తగా మైక్రో బ్రూవరీల ఏర్పాటుకు తెరలేపడం దేనికి సంకేతం?" అని ప్రశ్నించారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అవాస్తవాలు ప్రచారం చేసి, ఇప్పుడు ఆ లోటును మద్యం ద్వారా పూడ్చుకోవాలని చూడటం సిగ్గుచేటని హరీశ్ రావు విమర్శించారు. రాష్ట్రాన్ని 'తాగుబోతుల తెలంగాణ'గా మార్చి, మద్యం ద్వారా వచ్చే ఆదాయంలో తెలంగాణను నంబర్ వన్ చేయాలని చూస్తున్నారా? అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ జిల్లాలు, పట్టణ ప్రాంతాల్లో ప్రతి 30 కిలోమీటర్లకు ఒకటి చొప్పున 100కు పైగా మైక్రో బ్రూవరీల ఏర్పాటుకు సిద్ధమవుతున్నారన్న వార్తలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇది యువత భవిష్యత్తును నాశనం చేయడమేనని, ఇంతకంటే దిగజారుడు పాలన ఉండదని అన్నారు.

## అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ సందర్శన

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మే 18 :**
పట్టణ పరిధిలో ఆదివారం రోజున వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను j C అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, మండల అధికారులతో కలిసి పరిశీలించి, చైర్మన్ ను మార్కెట్ కు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఆ తర్వాత వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అధ్యక్షతన, డైరెక్టర్లతో కలిసి సాధారణ సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్లు, కార్యదర్శి రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



## గుల్జారీ హౌజ్ అగ్ని ప్రమాదాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్..

ఇబ్బందులు కలిగాయి.. వారందరినీ హాస్పిటల్ కి తీసుకోవడం జరిగింది ప్రస్తుతం వారందరికీ హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్నారు అగ్ని ప్రమాదంలో మెజారిటీ గా మరణించారనీ సమాచారం ఉంది ప్రభుత్వం తరుపున అని రకాల చర్యలు చేపట్టాం.. ముఖ్యమంత్రి గారు బాధిత కుటుంబాలతో మాట్లాడారు మాకు ,అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.. అన్ని రకాల చర్యలు తీసుకుంటూ బాధిత కుటుంబాలకు ఎక్కడ ఇబ్బందులు కలగకూడదని ఆదేశాలు జారీ చేశారు వైద్య శాఖ అధికారులు ,పోలీసులు , ఫైర్ ఇక్కడే ఉండి చర్యలు తీసుకుంటున్నారు అగ్ని ప్రమాదంలో కుట్ర కోణం లేదు.. ప్రమాదవశాత్తు జరిగింది ఏ అధికారి నిర్లక్ష్యం చేయకుండా ప్రమాదాన్ని తగ్గించారు వారి కుటుంబాలను ఆదుకోవడానికి ప్రభుత్వం అండగా ఉంటుంది చనిపోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం సంతాపాన్ని తెలుపుతుంది ఘటనలో 17 మంది ఉన్నారు ఎంత మంది చనిపోయారు అనేది అధికారికంగా రావాల్సి ఉంది సంఘటన జరగగానే అన్న డిపార్ట్మెంట్ లు చర్యలు తీసుకున్నాయి పిల్లలు సెలవులకు వచ్చి ఇక్కడ ఉన్నారు నాలుగు ఉమ్మడి కుటుంబాలు ఉన్నాయి ప్రాణ నష్టం జరిగింది పునరావాస చర్యల్లో అన్ని శాఖలు నిమగ్నం అయ్యాయి..

## గుల్జార్‌హౌస్ ప్రమాద ఘటనపై స్పందించిన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు

మృతిచెందారు. మృతుల్లో ఎనిమిది మంది చిన్నారులు ఉన్నారు. ఇవాళ ఉదయం భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా భారీగా అగ్నికీలలు ఎగసిపడ్డాయి. దీంతో భారీగా ప్రాణనష్టం సంభవించింది. మంటల్లో చిక్కుకున్న కొందరిని అగ్నిమాపక సిబ్బంది కాపాడి యశోద (మలక్‌పేట), ఉస్మానియా, డీఆర్‌డీఓ అపోలో ఆసుపత్రులకు తరలించారు. సీఎం చంద్రబాబు సంతాపం గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సంతాపం తెలిపిన ముఖ్యమంత్రి... మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## నూతన వధూవరులకు కేజీకేపేస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ రమణ, గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు ఆశీర్వాదం

**మహబూబాబాద్ వెలుతురు మే 18:**



మహబూబాబాద్ కి చెందిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్-నాగమణి ల కుమారుడు ఆకాష్ వివాహము ఆదివారం పి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ మహబూబాబాద్ లో పెళ్లి కుమార్తె అమృత వర్ష తో జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకకు కేజీ కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం వి. రమణ,గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమయ గౌడ్ లు హాజరై నూతన వధూవరులను వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు సిపిఎం జిల్లా నాయకులు మార్తినేని పాపారావు,చాగంటి కిషన్,సామల నరసయ్య,జయరాజు ఎర్రం శెట్టి అశోక్ సామల శ్రీను రాజా నాయక్ తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## ఆకట్టుకున్న...12గంటల నిర్విరామ సిని సంగీత విభావరి....

● తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ స్థానంలో చోటు...



**వెలుతురు, హైదరాబాద్ మే 18:**

ప్రముఖ గాయకుడు టీవి శేషగిరి రావు 12గంటల పాటు 120 పాటలు పాడి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్లో స్థానం సంపాదించారు. ఈ కార్యక్రమం శనివారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్లోని కళాభారతి సిటీ కల్చర్ సెంటర్లో జరిగింది. ఈ సందర్భం గా శేషగిరి రావు జన్మదినోత్సవ వేడుక నిర్వ హించారు. కళాభారతి సిటీ కల్చర్ సెంటర్ అధినేత పురుషోత్తం నార గౌని మాట్లాడుతూ..శేష గానం వినోదానికి కాదు%% వినయానికి ప్రతీక అన్నారు. ఆయన పదవిలో ఉన్నప్పుడు నీటిని ప్రవహింపజే శారు, ఇప్పుడు స్వరాన్ని ప్రవహింప జేస్తున్నారని ఆయన పేర్కొ న్నారు. ఈ గానం నాకు అభిరుచి కాదు, బాధ్యత అని శేషగిరి రావు ఈ సందర్భం గా వ్యాఖ్యానించారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అధినేత వెంకటాచారి, ప్రతినిధి అశోక్ కు మార్ తదితరులు ఈ కార్యక్ర మానికి హాజరయ్యారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 18**

మండలంలోని రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు ఎండి అంజద్ జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని కేక్ కట్ చేసి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, జిల్లా నాయకులు ఎస్కే చాందు, మండల పరిషత్ మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి అమీర్, నాయకులు కోనూరు శ్రీనివాస్, గర్దాస్ విక్రమ్, బొడ్డుపల్లి రాజు, బొంత మహాత్మా, గర్దాస్ కరుణాకర్, కోనూరు ఆంజనేయులు, క్రిష్ణ, ఎండి ఉమర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## నేడు సీఎం ప్రారంభించే "ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

### రాష్ట్ర ఎక్సైస్ శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**వెలుతురు న్యూస్, అమ్రాబాద్:**



దేశంలో ఎక్కడ లేని విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసి గిరిజనుల అభివృద్దే ధ్యేయంగా నల్లమల ఏజెన్సీ గ్రామాలలో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభిస్తున్న "ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం "ప్రారంభానికి నేడు తెలంగాణ రాష్ట ముఖ్య మంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి మొట్టమొదటిసారిగా అచ్చంపేటకు రానున్న నేపథ్యంలో అమ్రాబాద్ మండలం మచారం గ్రామంలో ఉన్నత అధికారులతో కలిసి సభ స్థలం ఏర్పాట్లను రాష్ట్ర ఎక్సైస్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ జిల్లా అధికారులతో కలిసి సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. అలాగే పథకం వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్, అటవీ క్షేత్రాధికారి రోహిత్ గోపిడి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేందర్, అనూష ప్రాజెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని జన్మలెత్తినా తెలుగుజాతిలోనే పుట్టాలని కోరుకుంటా

(మొదటి పేజీ తరువాయి..)

ఎకానమీ సృష్టికి చిరునామాగా తెలుగుజాతి ఉంటుందని, నాలెడ్జ్ ఎకానమీ, ఆంట్రప్రెన్యూర్లో తెలుగుప్రజలు ముందుండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. ఎన్ని జన్మలైనా తాను తెలుగుజాతిలోనే పుట్టి సేవ చేయాలని కోరుకుంటున్నాని అన్నారు. హైదరాబాద్లో ఆదివారం నాడు కంఠంనేని రవిశంకర్కు చెందిన తెలుగువన్ డిజిటల్ మీడియా వజ్రోత్సవంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రసంగించారు.

**రవిశంకర్ పట్టుదల ఆదర్శం**

"తెలుగువన్ డిజిటల్ మీడియా ప్రయాణం 2000 సంవత్సరంలో ప్రారంభమై నేడు 400 ఛానల్స్తో ప్రతి దేశంలో ఉంది. రవిశంకర్ మంచి కృషి, పట్టుదలతో ఉన్నారు. నేను విజన్ రూపొందిస్తే దానికి సమానంగా ఆయన కూడా ఛానల్ అభివృద్ధిలో విజన్ రూపొందించుకుని ముందుకెళు న్నారు. ఒకప్పుడు ఆకాశవాణి తప్ప ఏమీ ఉండేవి కాదు. తర్వాత వార్తా పత్రికలు వచ్చాయి. తర్వాత సమాజంలోకి ఎలక్ట్రానిక్ మీడియా వచ్చింది. 2003లో అలిపిరిలో నాపై మావోయిస్టులు దాడి చేశారు. అప్పుడు ఒక్క జెమినీ మాత్రమే ఉంది... కానీ ఇప్పుడు అనేకం ఉన్నాయి. రవిశంకర్ లాంటి వ్యక్తులు అనేక ఛానల్స్ తీసుకొచ్చారు. ప్రస్తుతం ఇంట్లోనే కూర్చుని ఛానల్ పెట్టుకునే ఆదాయాన్ని కూడా పొందే అవకాశం వచ్చింది. న్యూస్ పేపర్కు సర్క్యులేషన్, శాటిలైట్ ఛానల్కు టీఆర్పీ, యూట్యూబ్ ఛానల్కు వ్యూస్, సబ్స్క్రైబ్స్ ఉంటాయి. తెలుగు వన్ ఛానల్ ఇప్పటి వరకు 55 బిలియన్ వ్యూస్, 120 మిలియన్ల సబ్స్క్రైబర్స్ ఉన్నారు. 16 లక్షల వీడియోలను, 15 వందలకు పైగా సినిమాలు ఉన్నాయి. తిరుగులేని శక్తిగా తెలుగువన్ తయారైంది.

కంఠంనేని రవిశంకర్ అమరావతి రాజధానిపైనా సినిమా కూడా తీశారు. నాడు భయపెట్టే పరిస్థితులు ఉన్నా వెనక్కి తగ్గకుండా న్యాయం, ధర్మం అమరావతికి అన్యాయం జరిగిందని చెప్పి సినిమా తీశారు. సెన్సార్ పేరుతో విడుదల కానివ్వకుండా చేస్తే యూట్యూబ్లో వదిలారు. 2000 మంది పేదలకు ఉచితంగా ఆపరేషన్లు చేయించారు. ఆయన సేవా కార్యక్రమాల పట్ల అభినందనలు తెలుపుతున్నాను. తెలుగు వన్ స్ఫూర్తి పురస్కార గ్రహీతలకు అభినందనలు తెలుపుతున్నాను.

**ఈనాడు చొరవతో ఎన్టీఆర్ 30 రోజుల్లోనే మళ్లీ సీఎం**

నేను అరెస్టైన సమయంలో హైదరాబాద్లో మీరు పోరాడిన విధానం నా జీవితంలో మర్చిపోలేను. మనం మంచిపని చేస్తే ప్రజలు మర్చిపోతారు అని అంటుంటారు... కానీ ఏ విధంగా ప్రజలు స్పందిస్తారనేది అరెస్టు సమయంలో చూశాను. ఆగస్టు సంక్షోభం వచ్చినప్పుడు ఎన్టీఆర్కు మెజారిటీ ఎమ్మెల్యేలు ఉన్నా సీఎం పదవి నుంచి దించేశారు. ఆ సమయంలో ఈనాడు దినపత్రిక చూపిన చొరవతో 30 రోజుల్లోనే తిరిగి ఎన్టీఆర్ మళ్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. పేదరికాన్ని నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. పీ4 ద్వారా అత్యున్నత స్థాయిలో ఉన్నవారు కింద స్థాయిలో ఉన్నవారిని దత్తత తీసుకుంటే మనతో సమానంగా పైకి వస్తారు. ఎన్టీఆర్ కూడా సాధారణ కుటుంబంలో పుట్టి అచెంచలమైన ఆత్మవిశ్వాసంతో పైకొచ్చారు. మళ్లీ ఎన్టీఆర్ లాంటి వ్యక్తులు రారు..ఆయనతో పోల్చుకోవాలంటే మళ్లీ ఆయనే జన్మించాలి.

**అగ్రభాగాన తెలుగువారే ఉంటారు**

1995-96లో తెలుగు ప్రజలు ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్ మాత్రమే ఉండేవి. మన తెలుగువారి భవిష్యత్ మారే పరిస్థితి రావాలంటే ఐటీని అందిపుచ్చుకోవాలని నిర్ణయించుకున్నాను. ఐటీని ప్రమోట్ చేయాలనే హైటెక్ సిటీ నిర్మించా. మన వారికి పెద్ద ఎత్తున అవకాశాలు కల్పించాం. ఇప్పుడు ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా ఇండియన్స్ ఉంటారు, అందులో అగ్రభాగాన తెలుగువారు ఉన్నారు. హైటెక్ సిటీ నిర్మిస్తుంటే అందరూ నవ్వారు..కానీ తర్వాత దాని ఫలాలు అందుతున్నాయి. ప్రస్తుత సమయంలో కష్టపడాల్సిన అవసరం లేదు...స్మార్ట్గా చేయాలి. నాలెడ్జ్ ఎకానమీలో హిస్టారికల్ సమాచారం ఉంది. ఏ రంగం తీసుకున్నా ఇప్పుడు ఏఐ వచ్చింది. రియల్ టైంలో డేటా సేకరించే అవకాశం వచ్చింది. నాడు హైటెక్ సిటీ, ఐటీ గురించి మాట్లాడాను...ఇప్పుడు ఏఐతో క్వాంటమ్ వ్యాలీ అని చెప్తున్నాను. 2047 నాటికి ప్రపంచలో ఇండియన్స్ ముందుంటే అందులో తెలుగువారు అగ్రభాగాన ఉండాలనేది నా నా ఆశయం..ఇది సాధ్యమవుతుంది. భారతీయులతో పోటీ పడేవారు ప్రపంచంలో ఎక్కడా లేరు.

**అమరావతి నిర్మించే అదృష్టం దక్కింది**

క్రియేట్ ఎకానమీలో రెండు సిటీలు రూపొందిస్తున్నారు..ఒకటి ముంబై, రెండోది అమరావతి. అమరావతి క్రియేట్ ఎకానమీకి చిరునామాగా ఉంటుంది. అత్యంత నివాసయోగ్యమైన సిటీగా హైదరాబాద్ అవతరించింది. 1995 నుంచి 2000 వరకు బ్లూ ప్రింట్ రెడీ చేసి ఔటర్ రింగ్ రోడ్, ఎయిర్ పోర్టు, జీనోమ్ వ్యాలీ, గచ్చిబౌలి స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేశాం. మీ అందరి ఆశీర్వాదాలతో నాకు మరో అవకాశం దక్కింది. హైదరాబాద్ను అప్పట్లో అభివృద్ధి చేసే అవకాశం కల్పించారు. ఇప్పుడు మరోనగరం అమరావతిని తెలుగుజాతికి అందించే అదృష్టం దక్కింది. భవిష్యత్తులో అమరావతి, హైదరాబాద్ మొదటి, రెండవ స్థానాల్లో ఉంటాయి.

**వ్యక్తిత్వ హననంతో సమాజానికి హాని**

ఏది చేయాలన్నా విశ్వసనీయత అవసరం. ఎన్జీవో, మీడియాకు విశ్వసనీయత ఉండాలి. స్వాతంత్ర్యోద్యమ సమయంలో పత్రికలు, జర్నలిస్టులు కీలకపాత్ర పోషించారు. కానీ ఇప్పుడు పోటీ ప్రపంచంలో విలువలు పడిపోతున్నాయి. సోషల్ మీడియాతో ఎంత లాభం ఉందో..అంతనష్టం ఉంది. సోషల్ మీడియాను వేదికగా తీసుకని వ్యక్తిత్వ హననం, తప్పుడు సమాచారానికి పాల్పడుతున్నారు. దీనిపై నియంత్రణ అవసరం. ఇళ్లలో ఉండే ఆడబిడ్డల వ్యక్తిత్వాన్ని హననం చేస్తే సమాజానికి హాని కలుగుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిష్పక్షపాత మీడియాను ప్రోత్సహించే అంశంపై ఆలోచిస్తాయి. దుర్మార్గపు ఆలోచన చేసే వారిని నియంత్రించాల్సి ఉంది" అని సీఎం చంద్రబాబు అన్నారు.

## భారత సైన్యానికి కీలక అధికారాలు అప్పగించిన కేంద్ర ప్రభుత్వం

ఆయుధ సేకరణ (ఎమర్జెన్సీ ప్రొక్యూర్మెంట్ - ఈపీ) అధికారాలను త్రివిధ దళాలకు కల్పిస్తూ రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ నేతృత్వంలోని రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) కొద్ది రోజుల క్రితమే ఆమోదముద్ర వేసినట్లు అధికారులు వెల్లడించారు.

ఈ తాజా నిర్ణయం (ఈపీ-6) ద్వారా ఆర్మీ, వైమానిక దళం (ఐఏఎఫ్), నౌకాదళం తమ ఆయుధ నిల్వలను మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు, ఖాళీ అయిన వాటిని తిరిగి భర్తీ చేసుకోనున్నాయి. గతంలో తూర్పు లఢఖ్లో చైనాతో సైనిక ఘర్షణల సమయంలో తొలి నాలుగు దఫాలుగా, ఉగ్రవాద నిరోధక కార్యకలాపాల కోసం ఐదో దఫా అత్యవసర కొనుగోలు అధికారాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ఆరో విడత అధికారాల కింద, సాయుధ దళాలు సాధారణంగా అనుసరించే సుదీర్ఘమైన సేకరణ ప్రక్రియలకు బదులుగా, వేగవంతమైన పద్ధతిలో ఒక్కొక్కటి రూ.300 కోట్ల విలువైన బహుళ ఒప్పందాలను ఖరారు చేసుకోవచ్చు. ఈ కొనుగోళ్లను మూలధన, రెవెన్యూ పద్దుల కింద చేపట్టే వెసులుబాటు కల్పించారు. "ఒప్పందాలను 40 రోజుల్లోగా ఖరారు చేయాల్సి ఉంటుంది, ఏడాదిలోగా ఆయుధాల డెలివరీ పూర్తి కావాలి. ఈ అధికారాలను త్రివిధ దళాల వైస్ చీఫ్లు వినియోగిస్తారు" అని ఓ అధికారి తెలిపారు.

ఈ అత్యవసర అధికారాలతో క్షిపణులు, సుదూర లక్ష్యాలను ఛేదించే ఆయుధాలు, నిఘా మరియు కచ్చితత్వంతో దాడులు చేయగల మందుగుండు సామగ్రి, కమికాజే డ్రోన్లు, డ్రోన్ వ్యతిరేక వ్యవస్థలు వంటి అధునాతన ఆయుధాలను, ఇతర మందుగుండు సామాగ్రిని సాయుధ దళాలు వేగంగా సమకూర్చుకోనున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన మొత్తం రక్షణ బడ్జెట్లో మూలధన, రెవెన్యూ సేకరణలపై ఒక్కొక్కదానిపై 15% పరిమితి ఉంటుందని తెలుస్తోంది.

ఇటీవల పాక్ తో ఘర్షణల సమయంలో భారత వైమానిక దళ విమానాలు కచ్చితమైన దాడుల కోసం రష్యాతో కలిసి భారత్లో ఉత్పత్తి చేస్తున్న బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణులు, ఇజ్రాయెల్ తయారీ ఎయిర్-టు-గ్రౌండ్ క్రిస్టల్ మేజ్-2, రాంపేజ్ క్షిపణులు, స్పైస్-2000 ప్రెసిషన్ గైడెడ్ బాంబులు, ఫ్రెంచ్ తయారీ స్కాల్ప్ క్రూయిజ్ క్షిపణులు, హామర్ ఎయిర్-టు-గ్రౌండ్ ప్రెసిషన్ గైడెడ్ మందుగుండు సామగ్రిని ఉపయోగించాయి. అలాగే, ఇజ్రాయెల్ తయారీ హారోప్, హార్పీ కమికాజే డ్రోన్లను కూడా ఐఏఎఫ్ ప్రయోగించింది.

ఇదే రీతిలో, ఆర్మీ విభాగాలు స్కైస్ట్రైకర్ వంటి లాంచింగ్ మందుగుండు సామగ్రితో పాటు, ఎక్సాలిబర్ వంటి 'స్మార్ట్' ఎక్స్టెండెడ్ రేంజ్ ఆర్టిలరీ షెల్స్ను నిర్దిష్ట లక్ష్యాలపై ప్రయోగించాయి. బహుళస్థాయి గగనతల రక్షణ వ్యవస్థలో భాగంగా, ఇజ్రాయెల్తో కలిసి అభివృద్ధి చేసిన బరాక్-8 మధ్యశ్రేణి ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణులు, స్వదేశీ ఆకాశ్ క్షిపణులతో సహా అనేక రకాల ఆయుధాలను సాయుధ దళాలు వినియోగించాయని సమాచారం.



పోచారం గ్రామ మాజీ ఎంపీటీసీ ఓరుగంటి నరేందర్ గౌడ్ గారి సోదరుడి కుమార్తె అఖిల -విజయ్ కుమార్ గౌడ్ గార్ల ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ లోని బాలాజీ గార్డెన్స్ లో వివాహ కార్యక్రమంలో పాల్గొన్న బోసుపల్లి ప్రతాప్, లచ్చిరెడ్డి, అక్కిని గణేష్ గౌడ్, వెంకటేష్ మరియు ఓరుగంటి శివ ప్రకాష్ గౌడ్.

**ఇబ్రహీంపట్నం వెలుతురు మే 18:**

## జిల్లా బాలభవనుల లో పనిచేస్తున్న సిబ్బందికి డిప్యూటేషన్, ప్రమోషన్స్ మరియు బదిలీలు కల్పించాలి...

### హైకోర్టు తీర్పును అమలు చేయాలి..

**హైదరాబాద్ వెలుతురు మే 18:**



జిల్లా బాలభవనంలో పనిచేస్తున్న సిబ్బందికి డిప్యూటేషన్, ప్రమోషన్స్. బదిలీలు కల్పించాలని హై కోర్ట్ తీర్పు ఇచ్చినట్లు రాష్ట్ర బాల భవన్ ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు కె .వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి ఎ.విజయ లక్ష్మీ లు తెలిపారు. రాష్ట్ర బాల భవన్ ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం Tngos భవన్ నాంపల్లి జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో జవహర్ బాల భవన్, జిల్లా భవన్, బాల కేంద్ర సమస్యలపై సంఘం సుదీర్ఘ కాలం పోరాటం చేస్తూ వచ్చింది అన్నారు. తమ సమస్యల పరిష్కారం కాని పక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించామని అన్నారు. డీఎస్సీ డైరెక్టర్,మరియు బాల భవన్ డైరెక్టర్లకు హైకోర్టు తీర్పును అమలు చేయాలని వారు కోరారు. బాలభావన హెచ్వోడి లో పన్నే0 దున్నర కోటాను ఇంప్లిమెంట్ చేయడం జిల్లా బాలభవనుల వారికి ప్రమోషన్లు ట్రాన్స్ఫర్లు డిప్యూటేషన్లు కల్పించాలని హైకోర్టు తీర్పులో పేర్కొన్నారని. దీనిని 4వారాలలో అమలు పరచాలని వాళ్లు వెల్లడించారు. వివిధ జిల్లాల నుండి వచ్చిన పాఠశాలకు సంబంధించిన అందరి స్కూల్ టీచర్స్ ను వెంటనే వారి వారి స్వస్థల స్కూల్ లోకి పంపించాలని తీర్పు ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగరశాఖ, అధ్యక్షులు కట్కూరి శ్రీకాంత్, కార్యదర్శి హరికృష్ణ పంతులు, ప్రభాకర్ రెడ్డి, అవినాష్, అమరేందర్, రాజు, మల్లికార్జున్,బాలభవన్ శివకుమార్, ఉమాబాల, లావణ్య, ప్రసన్న, సాజీదా బేగం , కృష్ణ , అనురాధ, ఉమా సత్యం, శంకర్, వెంకటేశ్వర్లు , అనిల్ కుమార్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల ఆఖరి వరకు సిపిఐ అన్ని గ్రామశాఖల మహాసభలు పూర్తి చేయాలి.

**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 18**

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి,రామన్నపేట మండల కేంద్రంలో సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం రచ్చ యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ యాదాద్రి జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర రెడ్డి మాట్లాడుతూ,ఈ నెల ఆఖరి వరకు రామన్నపేట మండలంలో ఉన్నటువంటి సిపిఐ పార్టీ అన్ని శాఖల మహాసభలను పూర్తి చేసుకోవాలని, తర్వాత మండల, జిల్లా మహాసభలను జరుపుకోవడం జరుగుతుందని తెలియజేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి సిపిఐ గ్రామ శాఖల మహాసభలను జరుపుకోవాలని, గ్రామాల్లో ఉన్నటువంటి ప్రజాసమస్యలను గుర్తించి వాటి పరిష్కారం దిశగా కృషి చేయాలని, గ్రామాల్లో స్థానికంగా ప్రజాప్రతినిధులు లేక చిన్న సమస్యలకు కూడ మండల కేంద్రానికి వెళ్లాల్సిన పరిష్థితి వస్తోందని, వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి ప్రజలకు ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉంటె ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అమలు అయ్యేలా ఉంటాయని కోరారు. ప్రభుత్వానికి సమస్యలు ఎన్ని ఉన్నా స్థానిక సంస్థల ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యధర్శి ఊట్కూరి నర్సింహ్మా, సిపిఐ మండల సహాయ ర్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, భగవంత, పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, నర్సింహ్మా చారి, జగన్నాథం, ఊట్కూరి కృష్ణ, రామచంద్రం, మల్లేషం తదితరులు పాల్గొన్నారు .



## స్వామివారిని దర్శించుకున్న సమాచార హక్కు చట్టం కమిషనర్



**యాదగిరిగుట్ట వెలుతురు మే 18:**

పి వి శ్రీనివాస్ సమాచార హక్కు చట్ట కమిషనర్ తెలంగాణ కుటుంబ సమేతంగా శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దర్శనార్థం రాగా వారికి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పూల మొక్కతో ఆహ్వానం పలికారు. సాంప్రదాయ దుస్తులతో ఆలయ సాంప్రదాయ ప్రకారం అర్చకులు స్వాగతం పలికారు. ఆయన స్వయంభు పంచనారసింహస్వామినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఆయనకు అర్చక స్వాములు తీర్థ ప్రసాదాలు అందించి, అనంతరం వేద మండపంలో వారికి వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. ఆయన వెంట దేవస్థానం డిప్యూటీ భాస్కర్ శర్మ ఈ సందర్భంగా స్థానిక జర్నలిస్టులు ఆయనకు అభినందనలు తెలిపిన వారిలో సీనియర్ జర్నలిస్టు కైరం కొండ నవీన్ కుమార్, లింగాల సుధాకర్ , గోర్ల నవీన్, విజయ్, కిరణ్, రామ్ రెడ్డి ఉన్నారు.

## బీసీలకు ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే ఉద్యోగ ప్రకటన చేయాలి

● బీసీ నేత జాజుల లింగంగౌడ్ డిమాండ్



**హైదరాబాద్ వెలుతురు మే 18:**

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో 20వేలకు పైగా ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేస్తామనీ ప్రకటించిన తరుణంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఉద్యోగ నియామకాల్లో కల్పించాకే ఉద్యోగ ప్రకటన చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దింపుడు కళ్ళం ఆశ చూపిస్తూ మాయమాటలు, గారడీ మాటలు చెపూ మోసం చేస్తున్నారని ఇప్పటికైనా బీసీలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే

## మే 22న జరిగే " హిందూ ఏక్త యాత్ర" ను విజయవంతం చేయాలి.

- బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ...



**కరీంనగర్ వెలుతురు మే 18:**
హనుమాన్ జయంతి రోజున ప్రతి ఏటా హిందూ ఏక్తా యాత్ర నిర్వాహకులు ,కేంద్ర మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపడుతున్న " హిందూ ఏక్తాయాత్ర " ఈనెల 22న జరుగుతుందని, ఇట్టి కార్యక్రమాన్ని కొత్తపల్లి బిజెపి శ్రేణులు విజయవంతం చేయాలని కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం రోజున కొత్తపల్లి బిజెపి నాయకులు , కార్యకర్తలతో హిందూ ఏక్తా యాత్ర సన్నాక సమావేశం జరిగింది . ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రప్రదమంగా కరీంనగర్లో పదేళ్ల క్రితం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమైన హిందూ ఏక్తా యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు , ప్రాధాన్యత వచ్చిందని తెలిపారు. ప్రతి ఏటా హనుమాన్ జయంతి రోజున కరీంనగర్ పట్టణంలో అత్యంత వైభవంగా హిందూ ఏక్తాయాత్ర నేడు హిందువుల సంఘటితశక్తి కి దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు. 22న హనుమాన్ జయంతి రోజున హిందూ ఏక్తాయాత్ర మరింత వైభవంగా జరిగేలా తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. కరీంనగర్ పట్టణంలోని వైశ్య భవన్ నుండి సాయంత్రం నాలుగు గంటలకు యాత్ర ప్రారంభమై, పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా కొనసాగే యాత్ర కొనసాగుతుందని,రాజకీయాలకతీతంగా ప్రజలు, హిందూ ధర్మం గురించి ఆలోచించే సమాజం, యువత స్వచ్ఛందంగా యాత్రకు హాజరై విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రతి సమావేశంలో కొత్తపల్లి పట్టణ హరీష్, నాయకులు కంచె శేఖర్ శివకుమార్, పల్లె శ్రీనివాస్, పరశురాములు, రవి ప్రసాద్, రాజేంద్రప్రసాద్, యువమోర్చా నాయకులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దపాక హనుమాన్ గుడి వద్ద బోర్ వేయించిన బండి సంజయ్...



**శంకరపట్నం వెలుతురు మే 18:**
శంకరపట్నం మండలంలోని గద్దపాక గ్రామంలో గల హనుమాన్ దేవాలయం వద్ద ఆదివారం రోజున కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్



కుమార్ బోరు వేయించారు. లోగోడ భారతీయ జనతా పార్టీ స్థానిక నాయకులు , హనుమాన్ దీక్షపరులు గుడి వద్ద బోర్ వేయించాలని బండి సంజయ్ కుమార్ కు విజ్ఞప్తి చేసిన మేరకు ఆయన ఆదివారం రోజున దేవాలయం వద్ద బోరు వేయించారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు, హనుమాన్ దీక్ష పరులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు జంగా జైపాల్, బూత్ అధ్యక్షులు రెడ్డి రమణారెడ్డి జంగా సతీష్, మాజీ వార్డ్ మెంబర్ రాచర్ల సుమన్ , గోపాల దిలీపు నందికొండ మల్లారెడ్డి, ఊకంటి భాస్కరాచారి ,హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొన్నారు.

## బద్దిపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్

- వంతడపులలో ఆర్మీ జవాన్ ను సత్కరించిన కేంద్ర మంత్రి
- పేదింటి దళిత బిడ్డ పెళ్లికి హాజరై ఆశీర్వదించిన బండి సంజయ్



**కొత్తపల్లి వెలుతురు మే 18:**
కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం రోజున మధ్యాహ్నం కొత్తపల్లి మండలంలోని బద్దిపల్లి గ్రామానికి విచ్చేశారు. శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలకగా, ఆలయ పండితులు ఆశీర్వచనం అందించారు. అంతకుముందు కేంద్ర మంత్రి మానకొండూరు నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలం వంతడపుల వెళ్లారు. ఫొటో గ్రాఫర్, పేదింటి దళిత బిడ్డ నవీన్ కుమార్ పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. దాదాపు అరగంటపాటు అక్కడే గడిపారు. అక్కడి నుండి స్థానిక బీజేపీ కార్యకర్త నివాసానికి వెళ్లి టీ తాగారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సింధూర్' లో భాగంగా కాశ్మీర్ లోని కేరీ బెటాలియన్ ల సేవలందించిన ఆర్మీ జవాన్ నాయక్ కేంద్ర మంత్రిని కలిశారు. 'ఆపరేషన్ సింధూర్' సందర్భంగా ఆర్మీ అందించిన సేవలను వివరించారు. అనంతరం నాయక్ ను కేంద్ర మంత్రి సన్మానించి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



## ఐక్యతను చాటి చెప్పే హిందూ ఏక్తాయాత్రకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు, ప్రాధాన్యత ..

- హిందు ఏక్తా యాత్ర ను విజయవంతం చేయండి...
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర...







**కరీంనగర్ వెలుతురు మే 18:**
హనుమాన్ జయంతి రోజున ప్రతి ఏటా హిందువుల సంఘటితశక్తి చాటి చెప్పేల నిర్వహిస్తున్న హిందూ ఏక్తా యాత్ర కు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు , ప్రాధాన్యత ఉందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. ఈనెల 22 కరీంనగర్లో జరిగే హిందూ ఏక్తా యాత్ర ప్రోగ్రాంకు సంబంధించి ఆదివారం రోజున బిజెపి శంకరపట్నం అధ్యక్షులు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో సన్నాక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ హిందూ ఏక్తా యాత్ర నిర్వాహకులు ,కేంద్ర మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో గత 13 సంవత్సరాలుగా ఏక్తా యాత్ర ప్రోగ్రాం విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. ప్రతి ఏటా హనుమాన్ జయంతి రోజున హిందువుల సంఘటితశక్తి , స్వాభిమానాన్ని చాటేందుకు కొన్ని సంవత్సరాలుగా కరీంనగర్లో సాంప్రదాయంగా , వైభవంగా హిందూ ఏక్తా యాత్రను బండి సంజయ్ కుమార్ నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 22న హనుమాన్ జయంతి రోజున హిందూ ఏక్తాయాత్ర ను అత్యంత వైభవంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని, . కరీంనగర్ లోని వైశ్య భవన్ నుండి యాత్ర ప్రారంభమై, పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా కొనసాగుతుందని తెలిపారు. రాజకీయాలకతీతంగా ప్రజలు, హిందూ ధర్మం గురించి ఆలోచించే సమాజం, యువత స్వచ్ఛందంగా యాత్రకు హాజరుకావాలని కోరారు. శంకరపట్నం మండలం బిజెపి శ్రేణులందరూ హిందూ హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయడానికి తగిన కృషి చేయాలన్నారు. అనంతరం బిజెపి శ్రేణులు హిందూ ఏక్తా పోస్టర్లను , స్టిక్కర్లను ఆవిష్కరించి , పలు వాహనాలకు అతికించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ దొంగల రాములు, దాసరపు నరేందర్, కొయ్యడ అశోక్, రాచమల్ల శ్రీనివాస్, కనకం సాగర్, బిజిలి సారయ్య, నిమ్మిశెట్టి సంపత్, పోతునూరి రాజు, వడ్లకొండ రాజేందర్, బొజ్జ సాయి ప్రకాష్, గుండ్ల రాజు, తోట అనిల్, తిరుపతి, పొద్దుటూరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ అద్భుతం

- ప్రధానికి కరీంనగర్ ప్రజలంతా రుణపడి ఉంటారు
- త్వరలోనే జమ్మికుంట స్టేషన్ ను ఆధునీకరించబోతున్నాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- కరీంనగర్ రైల్వే స్టేషన్ ను సందర్శించిన కేంద్ర మంత్రి
- 21 నెలల్లో పనులు పూర్తి చేసిన అధికారులకు అభినందనలు









**కరీంనగర్ వెలుతురు మే 18:**
ఆధునీకరణలో భాగంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ అద్భుతంగా మారిందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ ప్రజలంతా ప్రధానికి రుణపడి ఉంటారని చెప్పారు. 10 ఏళ్ల క్రితం రైల్వే స్టేషన్ల దుస్థితి ఎట్లుందో అందరికీ తెలుసునని, ప్రస్తుతం రైల్వే స్టేషన్ల రూపురేఖలే మారిపోతున్నాయని వ్యాఖ్యానించారు. ఈనెల 22న ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణలోని కరీంనగర్, బేగంపేట, వరంగల్ రైల్వే స్టేషన్లతోపాటు దేశవ్యాప్తంగా 102 రైల్వే స్టేషన్లను వర్చువల్ గా ప్రారంభిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కరీంనగర్ ఆధునీకరణ పనులను, స్టేషన్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ రైల్వే స్టేషన్ ను సందర్శించారు. స్టేషన్ మొత్తం కలియతిరిగారు. పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కరీంనగర్, పెద్దపల్లి బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, సంజీవరెడ్డి, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, మాజీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ తోపాటు స్థానిక రైల్వే అధికారులు, నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే... 'అమ్రుత్ భారత్" పథకం కింద దేశవ్యాప్తంగా 25 వేల కోట్ల రూపాయల వ్యయంతో దేశవ్యాప్తంగా 1350 రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేస్తున్నాం. మన తెలంగాణలో 2 వేల కోట్లతో 40 రైల్వే రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులు కొనసాగుతున్నయ్. ఈనెల 22న ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా 102 రైల్వే స్టేషన్లను వర్చువల్ గా ప్రారంభించబోతున్నారు. తెలంగాణలో 3 రైల్వే స్టేషన్లు (బేగంపేట, వరంగల్, కరీంనగర్) ఉంటే అందులో మన కరీంనగర్ ఉండటం సంతోషంగా ఉంది. కరీంనగర్ రైల్వే స్టేషన్ అద్భుతంగా మారింది. కరీంనగర్ ప్రజలు మోదీకి రుణపడి ఉంటారు. త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్ ను కూడా ఆధునీకరించబోతున్నారు. తీగలగుట్ట ఆర్వోబీ పనులు కూడా కొనసాగుతున్నాయి. బడ్జెట్ కంటే అదనంగా మరో రూ.2కోట్లు వెచ్చించి రోడ్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నాం. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రారంభించబోతున్నాం.

## సన్ రైస్ కాలనీ (కుంట్లూర్) వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా గిరి వెంకటయ్య గౌడ్



**హయత్ నగర్ వెలుతురు మే 18:**
ఆదివారం రోజున సన్ రైస్ కాలనీ (కుంట్లూర్) వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది, అధ్యక్షులు గా గిరి వెంకటయ్య గౌడ్, ఉపాధ్యక్షులు గా విజయ్, చేతన్య, సెక్రటరీ గా మనోహర్, కోశాధికారి గా చంద్ర మౌళి మరియు మొత్తం 16 మంది సభ్యులు ఎన్నిక అవ్వడం జరిగింది

## ఎయిడ్స్ నియంత్రణ -ప్రజల భాగస్వామ్యంతో సాధ్యం

**ఎయిడ్స్ జబ్బుతో మరణించడం వారి ఆత్మకు శాంతి చేకూరాలని క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది**






**హైదరాబాద్ వెలుతురు మే 18:**
ఆదివారం రోజున ఇంటర్నేషనల్ ఎయిడ్స్ క్యాండిలైట్ మెమోరియల్ డే సందర్భంగా తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ , జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. మేము గుర్తుంచుకుంటాం, మేము ఎదుగుతాం, మేము నేతృత్వం వహిస్తాం. అనే నినాదంతో ఈ క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ క్యాండిల్ ర్యాలీ బాగ్లింగంపల్లిలోని సుందరయ్య పార్క్ లో నిర్వహించడం జరిగింది. క్యాండిల్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ డాక్టర్ వెంకటి DM&HO హైదరాబాద్ మాట్లాడుతూ ఎయిడ్స్కు చికిత్స లేదు.ఎయిడ్స్ నియంత్రణకు ప్రజలలో అవగాహన కల్పించడం వలన ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ చేయవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ DMHO ఎయిడ్స్ , లేప్రోజీ , డాక్టర్ సరస్వతి, వైద్యులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు , స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### గుండెలు పిండేసే దృశ్యం...

## బిడ్డలను హత్తుకుని అగ్నికీలలకు ఆహుతైన మహిళ!

- హైదరాబాద్ చార్మినార్ వద్ద ఘోర అగ్నిప్రమాదం
- ఒకే కుటుంబానికి చెందిన 17 మంది దుర్మరణం
- మృతుల్లో ఎనిమిది మంది చిన్నారులు, ఐదుగురు మహిళలు

**హైదరాబాద్ వెలుతురు మే 18:**
మంటల బారి నుంచి తన కన్నబిడ్డలను కాపాడుకునేందుకు ఓ తల్లి చివరిశ్వాస వరకు వారిని తన కౌగిలిలోనే పొదివిపట్టుకుంది. ఆ చివరి ఆలింగనంలోనే ఆ తల్లి, బిడ్డలు సజీవదహనమయ్యారు. హైదరాబాద్లోని చారిత్రక చార్మినార్ సమీపంలో రద్దీగా ఉండే మార్కెట్ ప్రాంతంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో వెలుగుచూసిన ఈ హృదయవిదారక దృశ్యం ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది. ఈ పెను విషాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17 మంది అగ్నికి ఆహుతయ్యారు, వీరిలో ఎనిమిది మంది చిన్నారులు, ఐదుగురు మహిళలు ఉన్నారు.



కళ్లారా చూసిన ఘోరం... స్థానికుడి ఆవేదన
ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యల్లో పాల్గొన్న గాజుల వ్యాపారి జాహిద్, ఆ భయానక దృశ్యాన్ని వివరిస్తూ తీవ్ర ఆవేదనకు గురయ్యారు. "మంటలు ఎగిసిపడుతుండగానే మేము లోపలికి వెళ్లాం. ఒక గదిలో, ఆ తల్లి తన పిల్లలను మంటల నుంచి కాపాడేందుకు గట్టిగా హత్తుకుని ఉంది. ఆ కౌగిలిలోనే వారు కాలిపోయి కనిపించారు. ఆ దృశ్యం మమ్మల్ని తీవ్రంగా కలచివేసింది" అని జాహిద్ కన్నీటిపర్యంతమయ్యారు. తాము 13 మందిని బయటకు తీసుకువచ్చామని, అయితే దట్టమైన పొగ కారణంగా ఏమీ కనిపించలేదని, గోడ పగలగొట్టి లోపలికి వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. చాలా మంది మంటల్లో కాలిపోగా, మరికొందరు పొగతో ఊపిరాడక మరణించారని ఆయన వివరించారు.